క్లుప్తంగా

తాగునీటి సమస్య పరిష్కరించండి



మంత్రి శ్రీధర్‌బాబుకు వివరిస్తున్న గ్రామస్తులు

రామగిరి: బేగంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని బర్పట్‌పల్లిలో తాగునీటి సమస్య పరిష్కరించాలని సోమవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు గ్రామస్తులు విన్నవించారు. వేసవి దృష్ట్యా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలపగా.. వెంటనే స్పందించిన మంత్రి బోరు వేసి తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్, కాంగ్రెస్ గ్రామ నాయకులు సందేల కుమార్, లక్కార్డి మల్లయ్య, బర్పాటి వాసు, బర్పాటి రాజు, అంకతి కుమార్, గొవింద రమేశ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

రామగిరి: నాగెపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి రమాదేవి, రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్‌కు చెందిన ఎండీ అబ్బాసాలి మృతిచెందగా.. సోమవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్, మండల అధ్యక్షుడు రోడ్డ బాపన్న, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, మాజీ ఎంపీపీ కొరుకొప్పుల నీరజ, నాయకులు ముస్త్యాల శ్రీనివాస్, వనం రాంచందర్‌రావు, బర్ల శ్రీనివాస్, ఆరెల్లి కొంరయ్య, తీగల సమ్మయ్య, బుచ్చిబాబు, ఎల్లె రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రారంభం



కొబ్బరికాయ కొడుతున్న ఎంపీడీవో సురేశ్

ముత్తారం: మచ్చుపేటలో సోమవారం ఎంపీడీవో సురేశ్ ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. దుండ్ర రజిత, మహేశ్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం దర్వాజ స్థాయిలో పూర్తి కాగా.. ఎంపీడీవో ప్రారంభించారు. ఎంపీవో గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి జాన్సీ ఉన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

జూలపల్లి: పెద్దాపూర్ శ్రీయోగానంద లక్ష్మినర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ముతవల్లి అర్చక బృందం వేద పండితులు వారం రోజులుగా పలు హోమాలు, పూజలు నిర్వహించగా.. ఆదివారం రథోత్సవం, జాతర, హోమం, మహా పూర్ణాహుతి, చక్రతీర్థం, పుష్ప యాగంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఆలయ ఈవో సదయ్య, ధర్మకర్తలు, గ్రామ పెద్దలు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.



సన్మానం

గోదావరిఖని: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి సబ్ యూనిట్‌లో విధులు నిర్వహించి విరమణ పొందిన హోంగార్డు జి.రాజలింగును సోమవారం రామగుండం సీపీ అంబర్‌కిషోర్‌ఝా ఘనంగా సన్మానించారు. సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువాతో సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. అడ్మిన్ అడిషనల్ డీసీపీ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, హోంగార్డు ఆర్ఐ వామనమూర్తి పాల్గొన్నారు.



'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' లక్ష్యం

ఫెర్టిలైజర్‌సిటీ: భారతదేశంలో ఒకే దేశం.. ఒకే ఎన్నిక నిర్వహిస్తే దేశం పురోగతి సాధిస్తుందని బీజేపీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ సోమారపు లావణ్య ఎక్స్ సర్వీస్‌మెన్లకు అవగాహన కల్పించారు. దేశం కోసం సరిహద్దుల్లో సేవ చేసిన ఆర్మీ సైనికులు దేశానికి సేవ చేసిన వారని కొనియాడారు. ఆర్మీ సర్వీస్‌మెన్లను శాలువాతో సత్కరించారు. బీజేపీ ఎన్టీపీసీ కన్వీనర్ సాగి కిషన్‌రావు, బీజేపీ నాయకులు మహావది రామన్న, చుక్కల రాములు, ఆర్మీ ఎక్స్ సర్వీస్‌మెన్ సత్యనారాయణ, ఓదెలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



షీటీంపై అవగాహన

సుల్తానాబాద్‌రూరల్: నర్సయ్యపల్లి గ్రామంలో సోమవారం షీటీంపై సభ్యులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్, మహిళల రక్షణ తదితర మహిళా చట్టాలపై వివరించారు. స్నేహలత, కల్యాణి, తిరుమల్‌రావు తదితరులున్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

జిల్లాలో సోమవారం వివిధ పార్టీలు, సంఘాలు, యూనియన్ల నాయకులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అంబేడ్కర్ ప్రపంచ మేధావని, దార్శనికుడని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



కోల్‌సిటీ: బల్దియాలో నివాళి అర్పిస్తున్న కమిషనర్ అరుణశ్రీ తదితరులు



పెద్దపల్లి బస్టాండ్ వద్ద నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తదితరులు



యైటింక్లయిన్‌కాలనీ: మాట్లాడుతున్న ఆర్జీ-2 జీఎం వెంకటయ్య



సుల్తానాబాద్‌రూరల్: నారాయణపూర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు



రామగుండం: పాల్గొన్న బీ-థర్మల్ ఎస్ఈ శంకరయ్య తదితరులు



మంథని: అంబేడ్కర్‌కు నమస్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తదితరులు



సుల్తానాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



రామగిరి: నివాళి అర్పిస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ తదితరులు



గోదావరిఖనిటౌన్: నివాళి అర్పిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు



జ్యోతినగర్: నినాదాలు చేస్తున్న బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి తదితరులు



కాల్వశ్రీరాంపూర్‌లో మహిళల కోలాటం



రామగిరి: నివాళి అర్పిస్తున్న ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్‌రావు



యైటింక్లయిన్‌కాలనీ: నిత్యావసర సరుకులు అందిస్తున్న బీజేపీ నాయకులు



సుల్తానాబాద్‌లో కార్మికులకు మెమెంటో అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్



గోదావరిఖనిటౌన్: యూనివర్సిటీ పీజీ కళాశాలలో బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్



జ్యోతినగర్: ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో నివాళి అర్పిస్తున్న నాయకులు



రామగుండం: తబితా ఆశ్రమంలో..



యైటింక్లయిన్‌కాలనీ: పూజలో పాల్గొన్న భక్తులు



ఫెర్టిలైజర్‌సిటీ: అయ్యప్పకు అభిషేకం చేస్తున్న భక్తులు

ఘనంగా విషు పూజ మహోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం విషు పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కేరళ శబరిమల శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో వారి సంప్రదాయ పద్ధతిలో నిర్వహిస్తున్న మాదిరిగా నూతన సంవత్సరం(ఉగాది) వేడుకలను కాలనీ శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో నిర్వహించారు. ఆలయ అర్చకుడు దేవ్ ప్రకాశ్‌పాండే ఉదయం స్వామివారి మూల విరాట్‌కు నైవేద్యంగా వివిధ కూరగాయలను సమర్పించారు. ఫలపంచామృతాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం మహా అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఆర్ఎఫ్‌సీఎల్ టౌన్‌షిప్‌లోని శ్రీహరిహర సుత అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం విషు పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు కర్నే అశోక్‌శర్మ అయ్యప్ప మూల విరాట్‌ను పంచామృతాలతో అభిషేకించి కేరళ సంప్రదాయంలో అలంకరించారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేశారు.



జ్యోతినగర్: పూజలు చేస్తున్న అర్చకుడు వామనశర్మ

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని అయ్యప్ప ఆలయంలో అర్చకుడు వామనశర్మ విషు పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన గ్రంథాలయాల ఏర్పాటు



బుధవారంపేటలో గ్రంథాలయం ప్రారంభిస్తున్న ఎంపీ వంశీకృష్ణ

రామగిరి: గ్రామగ్రామాన గ్రంథాలయాలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. సోమవారం బుధవారంపేట(రామయ్యపల్లి) గ్రామంలో పీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. గ్రామంలోని గ్రంథాలయంలో అవసరమైన పుస్తకాల ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. గ్రామంలోని యువత గ్రంథాలయాలను వినియోగించుకొని పోటీ పరీక్షల్లో నెగ్గి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా విజ్ఞానాన్ని పెంపొదించడానికి గ్రంథాలయాలు దోహదపడతాయన్నారు. గ్రంథాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. పీఆర్ ట్రస్ట్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకుడు రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు

సుల్తానాబాద్‌రూరల్: ఎద్దులను ట్రాలీలో ఎక్కించి తరలిస్తున్న వీణవంకకు చెందిన మహేశ్‌పై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి నుంచి కరీంనగర్‌కు ట్రాలీలో నాలుగు ఎద్దులను ఎక్కించుకొని వెళ్తుండగా వచ్చిన సమాచారం మేరకు స్థానిక చెరువు కట్ట వద్ద పట్టుకున్నామన్నారు. ఎనిమల్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ వివరించారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



నిర్మాణం పూర్తయిన నీటి ట్యాంక్

సుల్తానాబాద్: వేసవిలో నీటి ఎద్దడి నివారణకు సమయపాలన పాటిస్తే మంచిదనే వాదన ప్రజల నుంచి వినబడుతోంది. నీటి వృథా కాకుండా అధికారులు, సిబ్బంది అమలు చేస్తే పట్టణ ప్రజలకు తాగునీటికి ఇబ్బందులుండవు. మున్సిపల్ ఆవిర్భవించడానికి పూసాల, సుగ్లాంపల్లి విలీనం చేశారు. వాటికి తాగునీటికి ఇబ్బందులు లేవు. వాటికి ప్రత్యేకంగా నీటి ట్యాంకులతోపాటు నల్లా కనెక్షన్లుండడంతో.. నిత్యం రక్షిత మంచినీటి పథకం ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. సుల్తానాబాద్ పట్టణంలో 15 వార్డులు, 25,812 జనాభా ఉండగా.. 5,200 నల్లా కనెక్షన్లున్నాయి. 90 శాతం ప్రజలు నల్లా కనెక్షన్ల ద్వారా నీటిని వినియోగించుకుంటున్నారు. 10 శాతం మంది బోర్లపై ఆధారపడుతున్నారు. 30 సంవత్సరాల క్రితం పైప్‌లైన్లు వేయడంతో లీకేజీలు ఎక్కువగా అవుతున్నాయి. ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి 24 గంటల్లోపు మరమ్మతు చేసి నీటిని సరఫరా చేస్తున్నారు. 13 ఓవర్ హెడ్ ట్యాంకులు, 80 ఓపెన్ బావులు, ఒక నీటి ట్యాంకు అందుబాటులో ఉంది.

శాశ్వత పరిష్కారం దిశగా పనులు



మున్సిపల్‌కు శాశ్వత పరిష్కారం దిశగా పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇప్పటికే వేసవి కాలంలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా నీటిని సరఫరా చేస్తున్నాం. భవిష్యత్తులో 15 నుంచి 20 సంవత్సరాల వరకు వేసవి కాలంతోపాటు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అమృత్2.0 ద్వారా రూ.18.45కోట్లతో 1,400లక్షల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం జరుగుతోంది. 23 కిలో మీటర్ల మేర పైప్‌లైన్ పనులు జరుగుతున్నాయి. నిర్మాణం పూర్తయితే సుల్తానాబాద్ పట్టణంలో తాగునీటికి ఇబ్బందులుండవు. – మహమ్మద్ నియాజ్, మున్సిపల్ కమిషనర్, సుల్తానాబాద్

సన్నబియ్యంపై అసత్య ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు

గోదావరిఖని: ప్రభుత్వం సరఫరా చేసే సన్నబియ్యంపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిలక్‌నగర్‌కు చెందిన ఒక వ్యక్తి రేషన్ దుకాణంలో సన్న బియ్యం అని చెప్పి ప్లాస్టిక్ బియ్యాన్ని ఇస్తున్నారని, రేషన్ దుకాణాల్లో జర పైలం అని సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తూ వీడియోలు పంపాడన్నారు. ప్రభుత్వ ప్రతిష్ట దిగజార్చేలా ఉందని, తప్పుడు వీడియో చిత్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. రేషన్ బియ్యం తీసుకునే ప్రజలు భయాందోళనకు గురై అసత్య ప్రచారం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారన్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

మారిన వ్యవసాయ అధికారుల సెల్ నంబర్లు

పెద్దపల్లిరూరల్: జిల్లాలో పని చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారుల సెల్ నంబర్లు మారాయి. పాత సెల్ నంబర్ల స్థానంలో కేటాయించిన కొత్త నంబర్లలో అధికారులు అందుబాటులో ఉంటారు. జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి సహా మండల వ్యవసాయాధికారులకు కొత్త నంబర్లను కేటాయించారు.

ఆదిరెడ్డి	జిల్లా వ్యవసాయ అధికారి	8977752780
కాంతారావు	ఏడీఏ	8977752790
జ్యోతిర్మయి	టెక్నికల్ ఏవో	8977753326
అనిత	టెక్నికల్ ఏవో	8977753327
పూజ	టెక్నికల్ ఏవో	8977753328
ఎస్.అంజని	ఏడీఏ, మంథని	8977752806
ఎం.శ్రీనాథ్	ఏడీఏ, పెద్దపల్లి	8977752820
మండల వ్యవసాయ అధికారుల నంబర్లు		
రామకృష్ణ	కమాన్‌పూర్	8977752821
నవ్య	మంథని	8977752822
అనూష	ముత్తారం	8977752823
శ్రీకాంత్	రామగిరి	8977752824
సతీశ్	అంతర్గాం	8977752825
భాస్కర్	ఇన్‌చార్జి, ధర్మారం	8977752827
ఉమాపతి	ఎలిగేడు	8977752829
ప్రత్యూష	జూలపల్లి	8977752830
భాస్కర్	ఓదెల	8977752831
ప్రమోద్	పాలకుర్తి	8977752838
అలివేణి	పెద్దపల్లి	8977752839
ప్రకాశ్	రామగుండం	8977752840
నాగార్జున	శ్రీరాంపూర్	8977752856
డేవిడ్ రాజు	సుల్తానాబాద్	8977752880

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

సుల్తానాబాద్‌రూరల్: సుద్దాల గ్రామానికి చెందిన వంగ మల్లయ్య సోమవారం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి పడగా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా.. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తీసుకెళ్లారు.



చికిత్స పొందుతున్న మల్లయ్య